స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 102 | ఆదివారం, 30 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 102 | SUNDAY, AUGUST 30, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

• కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి • మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

2 లో..







## సంజీవని యాప్

# ఓ గేమ్ ఛేంజర్

• మన ఆరోగ్యం.. మన ఫోన్‌లోనే • గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే • గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్ ద్వారా కనెక్టివిటీ పెంచుతాం • గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే అందేలా చేస్తాం • అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు • అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామని వ్యాఖ్య

**పాడేరు, (వార్త వేదిక సూర్య):**

ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాం. సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్. వికు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేది. వి ఆరోగ్యం వి ఫోన్‌లో ఉంది. ఎక్కడికి వెళ్లినా వి ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించాం. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వానిది. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్‌టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతాం. గిరిజనుల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం. 3 నెలల్లో ఇక్కడ ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తాం. ఏ వైద్య పరీక్ష అయినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ మిగతా 2లో..

## 'సర్' ప్రక్రియ

# గడువు పొడిగించండి

• నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు మరో నాలుగు వారాల సమయం ఇవ్వండి • సుమారు 92.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన • నోటీసులు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దు • గ్రామాల్లో ముసాయిదా ఓటరు జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలి • 'సర్' ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సహకస్తోంది • కేంద్ర ఎన్నికల సంఘానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మిగతా 2లో..



## ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం బాధ్యత

• సిఎం రేవంత్‌కు నివేదిక ఇచ్చిన కమిటీ

తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది.

## 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

• సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న మిగతా 2లో..



## కమలనాథుల

# పోరుబాట

• భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు • 22ఎ భూములపై 5,6 తేదీల్లో నిరసన దీక్ష • పార్టీ నేతలతో తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు సమీక్ష

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22'ఏలో చేర్చిన భూమి మిగతా 2లో..

## ప్రకృతి సంరక్షణలో

# ఆదర్శంగా నిలవాలి

• భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత • ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం 'అశ్వత్థ నారాయణ వివాహం' • అరణ్యారామంలో రావి, వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

**మంగళగిరి, (వార్త వేదిక సూర్య):**

ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు అన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి, వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు, సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రావి, వేప మొక్కలను నాటారు. మిగతా 2లో..





గోల్ఫ్

## టూరిజం హబ్‌గా తెలంగాణ

• బ్రండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్ • మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్ దేవ్ సేవలు వినియోగించుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శావిర్‌పేట సవిపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మిగతా 2లో..



## అమరావతికి స్పోర్ట్స్ సిటీ

• 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీ: మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి, (వార్త వేదిక సూర్య):**

అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడవిలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పు'లలెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రావిణ స్థాయి ప్రతిభను వెలికి తీసేందుకు 6 ప్రత్యేక అకాడవిలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో మిగతా 2లో..



# మళ్లీ కాంగ్రెస్సే అధికారంలోకి..

2 లో..

• ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్..
• తలకిందులుగా తపస్సు చేసినా ఎలాంటి లాభం ఉండదు..
• వాళ్లు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోతోంది • మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి • నూతనకల్, మద్దిరాలలో సుమారు 3వేల ఎకరాలకు సంబంధించిన పట్టాలు పంపిణీ

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 102 ఆదివారం 30 ఆగస్టు, 2026

# వేములవాడను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

- స్వామికి ప్రత్యే పూజలు, అభిషేకాల నిర్వహణ

**వేములవాడ, (వార్త వేదిక సూర్య):**

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ భీమేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఉదయం మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, అధికారులు వారికి స్వాగతం పలి కారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యే క పూజలు, అభిషేకాలు చేశారు. దర్శనానంతరం వారికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్‌కుమార్ స్వామివారి శేషవస్త్రంతోపాటు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కొత్తకొండ వీరభద్రస్వామి వారి నక్షత్రమాల ధరించిన తర్వాత వేములవాడ స్వామివారిని దర్శించు కోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగా ణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా లని, ఎలాంటి కరవు కాటకాలు లేకుండా ప్రజలంతా పాడి పంటలు, ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

- కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటం కాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రె స్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరం గానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పం దించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రా రంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సం దర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్య వస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమ శిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం'1908లోని సెక్షన్ 22'ని రద్దు చేయాలని సూచించారు. ప్రజల కు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్ధిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# 'సర్' గడువు పొడిగించండి

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సవిప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీ సులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీ గా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థా యి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు.

హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమిం చాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంత రాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూ లీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరా లను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాల ను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. 'సర్' ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్‌రెడ్డికి రైతు కమిషన్ నివేదిక

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకంగా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపా రుదలపై రూపొందించి న నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రా ములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం.భవానీరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో నీటి భద్రత, వ్యవ సాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొం దించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.



# ప్రకృతి సంరక్షణలో ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం అన్నారు.

### ప్రకృతి పరిరక్షణకు.. అశ్వత్థ నారాయణ వివాహం

భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.



### ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది

ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్‌కి, నాకూ ఒకే రకమైన ఆలోచన లున్నాయి. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబుకి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు. ఈ భవన నిర్మాణ ప్రక్రియలో భాగంగా తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వృథాగా నరికేయకుండా, వేరే చోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ విధంగా వేరే చోట నాటిన చెట్లను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మర్తి, డిఎఫఓ గుంటూరు హిమశైలజ పాల్గొన్నారు.

# సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం.. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది' అని సీఎం తెలిపారు. గన్నెల పంచాయతీ ఆర్.కె. నగర్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు.. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవ లు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భి ణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండ గా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా.. శెభాష్ అన్న ముఖ్యమంత్రి.. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళల తో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలు వి వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు. మారుమల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందాలని సూచించా రు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాల ను కూడా ప్రోత్సహించి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నా మని వెల్లడించారు. కొండ ప్రాంతాల్లోని వారికి వైద్య సేవల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదనేది తన సంకల్పమని ఉద్ఘాటించారు. దీని కోసమే సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంజీవని కార్యక్రమం రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమనాలను పెద్ద ఆస్ప త్రికి డ్రోన్ల ద్వారా తరలించి పరీక్ష చేసి చికిత్స అం దించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు వైద్యసేవలందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. 104 వాహ నాల ద్వారా సంచార వాహనాలు వైద్య పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. గిరిజనులతో పాటు రాష్ట్రంలో ప్రతీ పౌరుడి ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏ కుటుంబమ పేదరికంలో ఉండకూడదన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్' 3 మేమే తీసుకువచ్చాం. గత పాలకులు నిర్ల క్ష్యంతో సుప్రీంకోర్టు దానిని రద్దు చేసింది. ఈ అం శంపై అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలోనే తీసుకువస్తాం. ఐదు సూత్రాలతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక లు చేశాం. అడవితల్లి బాట పేరుతో రూ.1000 కోట్లతో 900 కిలోమీటర్ల రహదారులు వేశాం. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు, సోలార్ రూఫ్ టాప్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెరిగేలా అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగింది. హోం స్టేల ద్వారా ఆతిథ్యం ఇస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుంది. మన ప్రాంతానికి వచ్చే పరిశ్రమల్లో గిరిజన యువత ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వచ్చే మడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్ష ణ కల్పించాలన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్ర బాబు వ్యాఖ్యానించారు. అత్యవసర వైద్య సేవలను అందించేందుకు జిల్లాలో 150 వాహనాలతో ఎమ్జన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉంది. కొండ ఎంత దూరంలో ఉన్నా... వైద్యం వి దగ్గరకు రావాలి. మం చి వైద్యం అందాలి. ప్రతి గిరిజన బిడ్డ అందరిలా ఆరోగ్యంగా ఎదగాలి.. అందుకే సంజీవని తీసుకు వచ్చాం. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అదే నిజమైన అభివృ ద్ధి. గిరిజన ప్రాంతాలకు మంచి వైద్య సేవలందేలా రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కంప్లీషన్ మిషన్ తెస్తున్నాం. సికిల్ సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10,000 పెన్షన్ అందిస్తున్నాం. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలి. అందుకే ఐఐT మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నాం. ఐఐT, ఔఇఇT వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నాం. గిరిజన రైతులు తమ ఉత్పత్తితో ప్రపంచ స్థాయి బ్రాండ్ సృష్టించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన్న అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గన్నెల పంచాయతీ ఆర్కే నగర్‌లో ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై మాటామంతీలో మొత్తం 16 మందితో సీఎం మాట్లాడారు. గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని.. దానికి గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. మరొక మహిళ తన కుమార్తె నీట్ కోచింగ్‌లో ఉందని తెలుపగా.. శెభాష్ అని సీఎం ప్రశంసించారు. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలను చదివించాలని సూచించారు. నీకు నీట్ కోసం తెలుసా అమ్మా.. అని సీఎం ఓ తల్లిని అడగ్గా డాక్టర్ కోర్స్ తెలుసు సార్ల అని సమాధానం ఇచ్చింది. ఇంకా మిగిలిన మహిళలతో సీఎం మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారని కుశల ప్రశ్నలు వేశారు. అందరి యోగక్షేమాల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి.. వైద్య పరమైన సేవలు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు ఇక్కడి వరకు చేరుతున్నాయా..? అని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ఒకప్పటితో పోలిస్తే ఈ గ్రామంలో జనాభా బాగా తగ్గారని.. ఎందుకని సీఎం అడిగారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని ఆర్కేనగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి తదితరులు హాజరయ్యారు.

# 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయ ని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పా టు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షా కాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గత బీఆరఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానా లు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లో తుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# కమలనాథుల పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నా రు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన స మావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో 22'ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు స మాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుం డా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తె లుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యా చరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతు యాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షావిర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్' ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారం గాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భార తీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకు న్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షి ంచడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# అమరావతికి స్పోర్ట్స్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించార న్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట'గా తీర్చిదిద్ద డమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మర్తి పంతులు జయంతి) సంద ర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీం ద్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే 50 ఏళ్లకు సరి పడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభు త్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యా క్చరింగ్ యనిట' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

# క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రతిభావంతుడైన దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



# రంగారెడ్డి

## ఫీజు బకాయిలపై బీజేపీ నిరసన దీక్ష

### - రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" నిరసన దీక్ష కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెడుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్, బీజేవైఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, మెండే కుమార్ యాదవ్, నాగేష్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కీలక సమీక్ష

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :



నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం తన శిబిర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్ల నిర్మాణం, పంపిణీ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి, ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ఉప కమిషనర్ సురేందర్, అత్తాపూర్ ఉప కమిషనర్ మల్లయ్య, నార్సింగి సర్కిల్ ఉప కమిషనర్ లక్ష్మారెడ్డి, శంషాబాద్ ఉప కమిషనర్ సుమన్ రావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ చెంబె నాయక్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను ప్రోత్సహించడమే పద్మశాలి సంఘం లక్ష్యం : అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 29(వార్త వేదిక సూర్య)




ప్రతిభావంతులను ప్రోత్సహించడమే పద్మశాలి సంఘం లక్ష్యమని అధ్యక్షులు మంద జగన్ తెలిపారు. కరీంనగర్ జిల్లాకు చెందిన సాధనా సూర్యులను సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మంద జగన్ సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధనా సూర్యులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వారి ప్రతిభ, సేవా స్ఫూర్తిని సంఘం సభ్యులు కొనియాడారు. సమాజంలో ప్రతిభ కనబరుస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..సమాజంలో మంచి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభించినప్పుడు మరింత ఉత్సాహంతో సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు చింతకింది మల్లేష్, రాసి కంటి నాగమూర్తి, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలా జ్యోతి విద్యారంగానికి అందించిన సేవలు అభినందనీయం



### మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హైదర్గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మలా జ్యోతి విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. హైదర్గూడ ప్రాథమిక పాఠశాలను జాతీయస్థాయిలో ఎంపికయ్యేలా కృషి చేసినందుకు ఆమెను అభినందిస్తూ, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండల విద్యాధికారి కలిసి నిర్మలా జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య, అత్తాపూర్ సముదాయ బాధ్యురాలు, ప్రధానోపాధ్యాయురాలు రజియా బేగం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ చారి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, యాదగిరి, మహేష్, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదల కోసం బీజేపీ పోరాటం



### - శంషాబాద్ చౌరస్తాలో నిరాహార దీక్షకు తోకల శ్రీనివాస్ రెడ్డి మద్దతు

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్‌ఎంసీ శంషాబాద్ డివిజన్ చౌరస్తాలో రాష్ట్ర బీజేపీ శాఖ చేపట్టిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్య క్రమంలో భాగంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు.రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మలేష్ యాదవ్, శ్రీధర్, మల్లారెడ్డి, మమత, బొక్క బాల్ రెడ్డి, వెంకయ్య, సేవెల్ల మహేందర్, అంజన్ కుమార్, అభినవ్ గౌడ్, బతుకు శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వంశీ యాదవ్, నిరుడు శేఖర్, పవన్ సాయి, నాగేష్, రవికాంత్, ఎస్. వెంకటేష్, పి. సందీప్, ఏ. జనార్ధన్, జి. పాండు యాదవ్, వీరేందర్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డితో పాటు జిల్లా, మున్సిపాలిటీ, డివిజన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్.టి.పి ప్లాంట్ నుంచి దుర్వాసన



### భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు

### తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ లోని రెయిన్బో విస్తా వద్ద ఎస్.టి.పి ప్లాంట్ ను శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఎస్.టి.పి ప్లాంట్ నుంచి వస్తున్న దుర్వాసన, భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫతేనగర్, కెపిహెచ్బి ప్రాంతాల్లో నిర్మించిన ప్లాంట్లు వద్ద ఈ సమస్య లేదని ఇక్కడే ఎందుకు ఈ విధంగా వస్తుందో అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారం చూపాలని, లేనియెడల తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లాలని ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య):

కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినిక్స్ & హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కొలెస్ట్రాల్, రక్తపోటు, థైరాయిడ్, అధిక బరువు వంటి జీవనశైలి సంబంధిత సమస్యలపై ప్రజలు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ మెగా మెడికల్ క్యాంప్‌లో ఉచిత ల్యాబ్ పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, డైట్ సలహాలు, వ్యక్తిగత ఆయుర్వేద మార్గదర్శకత్వం, జీవనశైలి కౌన్సెలింగ్ వంటి సేవలను అందించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు.ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహించాలని రాజేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుమారస్వామి, రఘురాం, మాధవ్ బాగ్ క్లినిక్ వారి సభ్యులు స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### - అర్హులైన వారు అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ ప్రభుత్వం 2026 సంవత్సరానికి సామాజిక భద్రత పింఛన్లలో భాగంగా కొత్త పింఛన్ల మంజూరుకు దరఖాస్తులను స్వీకరిస్తోంది. అర్హత కలిగిన వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, ఫైలేరియా, థలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా బాధితులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆర్పీ గుర్రం తిరుపతమ్మ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. చేయూత పింఛన్ దరఖాస్తు ఫారాలను అధికారిక వెబ్‌సైట్ చేయూత.https: cheyutha. telangana.gov.in నుంచి పొందవచ్చని తెలిపారు.

## కూకట్ పల్లి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేసిందేమీ లేదు

### కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందింది... బహిరంగ చర్చకు సిద్ధమా?

### మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత...?

### నియోజకవర్గంలోని చెరువులను, నాళాలు, కుంటలను కబ్జా చేసి సొమ్ము చేసుకున్నది ఎవరు?

### 22ఏ విషయంలో కృష్ణరావు ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి రమేష

కూకట్‌పల్లి, ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య) :

పది సంవత్సరాలు శాసనసభ్యుడుగా ఉన్న కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గానికి చేసిందేమీ లేకపోగా స్థాయిని మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చౌకబారు విమర్శలు చేస్తున్నాడని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ తాము



సహించబోమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కృష్ణారావు హయాంలో నియోజకవర్గ పరిధిలోని చెరువులు నాళాలు కుంటలు మొత్తం కబ్జా చేశారని ఆయన ధ్వజమెత్తారు హస్మత్ పేట సర్వే నెంబర్ వన్ లో 100 ఎకరాలకు పది ఎకరాలు మిగిల్చారని అల్లాపూర్ లో నాలుగు ఎకరాలకు 2 ఎకరాలు, గోపాల్ నగర్లో 10 ఎకరాల ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి కృష్ణారావు అతని అనుచరులు సొమ్ము చేసుకున్నారని రమేష్ విమర్శించారు. పిజెఆర్ హయాం నుంచి నేటి వరకు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని రమేష్ సవాల్ విసిరారు. మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత అంటూ ఎమ్మెల్యే కృష్ణారావును ప్రశ్నించారు బండి రమేష్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బ్లాక్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే టిఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. 22 ఏ విషయంలో కృష్ణరావు " ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు ఆడుతున్నాడని అతన్ని చంపాల్సిన అవసరం మాకు లేదన్నారు ముఖ్యమంత్రిపై విమర్శలు చేసే సమయంలో నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రమేష్ కృష్ణారావును హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందన్న కృష్ణారావు విమర్శ పై రమేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు టిఆర్ఎస్ హయాంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా అమ్ముకున్నారని అది నీకు కనిపించలేదా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, గ్యాస్, రేషన్ కార్డులు పంపిణీ, పెట్రోల్ బంకులు, బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న ప్రతి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లైఓవర్లు అండర్పాస్ బ్రిడ్జిలు, లింకు రోడ్స్, స్కై వాక్ వంతెనలు నిర్మిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల వైద్యం కోసం రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం రాగానే 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, విద్యా విధానంలో నూతన వరవడిని ప్రవేశపెట్టిందన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్స్

### - రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఉమా మహేశ్వరి రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకురాలు ఉమా మహేశ్వరి రెడ్డి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడంతో పాటు సమాజంలో సమానత్వ భావనను బలోపేతం చేస్తాయని అన్నారు.మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత క్రీడల వైపు అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 102
ఆదివారం
30 ఆగష్టు 2026

## మట్టి కుప్పలతో కాలనీవాసులకు ఇబ్బందులు

చండూరు, ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య):

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పద్మావతి కాలనీలో మోరీల నిర్మాణం పూర్తయినా, మట్టి కుప్పలను సరిచేయకపోవడంతో కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన మట్టి కుప్పలతో పాటు దుమ్ము సమస్య కూడా ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే మట్టి కుప్పలను సరిచేసి సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## టీఎన్‌జీఓఎస్ కాలనీలో రేషన్ తీసుకోని వారు 30, 31 తేదీల్లో తీసుకోవాలి : మసున సత్యనారాయణ

రాజేంద్రనగర్, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్‌జీఓఎస్ కాలనీలో రేషన్ సరుకులు ఈ నెల ఇంకా తీసుకోని కార్డుదారులు ఈ నెల 30, 31 తేదీల్లో వచ్చి తమ రేషన్ సరుకులను తీసుకోవాలని రెక్సాన్ డీలర్ మసున సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.

అర్హత కలిగిన రేషన్ కార్డుదారులు నిర్ణీత తేదీల్లో రేషన్ దుకాణానికి వచ్చి సరుకులు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సు అనుమానాస్పద మృతి

### తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో కలకలం - అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు

మహేశ్వరం ఆగస్టు 29 వార్త వేదిక సూర్య



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో విషాదం చోటుచేసుకుంది. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సు శిరీష అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది.

సమాచారం అందుకున్న వెంటనే మహేశ్వరం పోలీసులు, ఆదిభట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి, ఆస్పత్రి సిబ్బందిని విచారిస్తున్నారు. మృతురాలు శిరీష గత కొంతకాలంగా ప్రైమ్ కేర్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

అయితే ఆమె మృతికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఇది ఆత్మహత్యా? లేక మరేదైనా కారణమా? అనే కోణంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రి యాజమాన్యం పాత్ర, తోటి సిబ్బందితో విభేదాలు, వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా అనే దిశగా ఆరా తీస్తున్నారు.

ఘటనపై సమాచారం తెలుసుకుని శంషాబాద్ డీసీపీ రాజేష్ హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత మృతికి అసలు కారణం వెల్లడవుతుందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.

## ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండల పరిధిలోని బొల్లారం గ్రామ పంచాయతీ కి చెందిన రామావత్ దుల్లి ఈ రోజు అకస్మాత్తుగా మరణించారు వారి కుటుంబ సభ్యులుల కు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ 10000 టపది వేల రూపాయలుఊ ఆర్థిక సహాయం అందజేత. ఈ కార్యక్రమం బీ .ఆర్.ఎస్ బొల్లారం నాయకులు నేనావత్ నరసింహ నాయక్ గారీ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేనావత్ నరసింహ నాయక్ ,మాత్య ,వార్డు సభ్యులు లోక్య నాయక్ ,నేనావత్ జాందార్ నాయక్, మాత్య నాయక్, రక్య నాయక్, తిరుపతి నాయక్ ,నరసింహ, నరేందర్ ,పాండు ,రాజేందర్ ,రాజేష్, పాల్గొన్నారు

## కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా శివారులో గుర్తుతెలియని శవం గుర్తు తెలియని శవం

దేవరకొండ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ):-

శనివారం రోజు తేదీ 29. 8.26 రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మగ మనిషి శవం కొండమల్లేపల్లి నుంచి దేవరకొండకు వెళ్ళు రోడ్డు ప్రక్కన చింత చెట్టు తండా గ్రామ శివారులో క్రషర్ మిల్లు పక్కకు చెట్ల పొదల ప్రక్కన ఉంది అని సమాచారశీ రాగా అక్కడికి వెళ్లి చూడగా ఆ గుర్తు తెలియని శవం యొక్క వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు మధ్యన ఉండి మృతదేహం కాళ్లకు నలుపు రంగు చెప్పులు ధరించి ఉన్నాడు .అట్టి మృతదేహం పై డబ్బాల గీతల చొక్కా మరియు ఎరుపు రంగు తువ్వాలు మృతదేహం పక్కన కవర్ లో దుప్పటి ఉన్నది. ఇట్టి మృతుడు అందాజా ఐదు నుండి ఆరు రోజుల క్రింద చనిపోయి ఉండవచ్చు. చింత చెట్టు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. ఇట్టి మనిషి ఆచూకీ తెలిసినవారు ఎస్సై కొండ మల్లేపల్లి 8712670226. సీఐ కొండమల్లేపల్లి 8712670157 గార్లకు తెలుపగలరు.

# ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం



### దిగ్విజయంగా పూర్తి అయిన ఆరవ వారం హనుమాన్ చాలీసా పారాయణం తో శుభం కలుగుతుంది వింజమూరు చంద్రమౌళి

దేవరకొండ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయస్వామి అయ్యప్ప దేవాలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రముఖ పురోహితులు పాల గణపతి శర్మ అభిషేకం, అలంకరణ నిర్వహించారు. అనంతరం భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు శనివారం నిర్వహించే హనుమాన్ చాలీసా పారాయణం భక్తులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వింజమూర్ చంద్రమౌళి మాట్లాడుతూ తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసా పారాయణం చాలా శక్తివంతమైందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆచరిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు .అతి బలవంతుడైన హనుమంతుడు మనతో ఉంటాడని సూచించారు. భూత ప్రేత పిశాచాలు భయాలు శని వంటివి దరిచేరవని అన్నారు. పారాయణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సత్యనారాయణ, నేలంటి వెంకటేశ్వర్లు, తడకమల్ల శ్రీనివాస్, మల్లికార్జున్, భాస్కర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుంభం శివ గౌడ్, సత్తయ్య, వెంకటేశ్వర్లు, శివాజీ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట



### -ప్రజా సమస్యలు, హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి -- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య):-

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న వారం రోజుల పోరుబాటను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వెయ్యి రోజులు గడిచినా అమలు కాని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను ప్రజల ముందుంచి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 2 -- ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు

నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు నిర్వహించాలి. 420 హామీల మోసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీలు ప్రదర్శించడంతో పాటు, ప్రజలకు బాకీ ఉన్న హామీలను వివరిస్తూ 'బాకీ కార్డులు' ఇంటింటికీ పంపిణీ చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.

సెప్టెంబర్ 3 -- వ్యవసాయ విధ్వంసంపై రైతు సదస్సులు

అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు నిర్వహించి సాగునీరు, విద్యుత్, యూరియా, రైతు బీమా తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 4 -- మహిళలు, వికలాంగులతో ప్రత్యేక సదస్సులు

మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రత్యేక సదస్సులు నిర్వహించాలి. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. హామీలు అమలు చేయని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

సెప్టెంబర్ 5 -- విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు

నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించి ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, సింగరేణి ప్రాంతాల్లో ప్రత్యేక నిరసన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 6 -- నగర, గ్రామీణ సమస్యలపై నిరసనలు

హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి తాగునీరు, వీధిదీపాలు, ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పల్లెల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 7 -- ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాలు

ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు సమర్పించాలని, 420 హామీల అమలులో వైఫల్యంపై జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

సెప్టెంబర్ 8 -- పోరుబాటపై ప్రెస్‌మీట్లు

వారం రోజుల పాటు నిర్వహించిన పోరుబాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఉందని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే పోరుబాటలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మాజీ మండలాల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రమావత్ దాస్రూ నాయక్,చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,కేసాని లింగా రెడ్డి, ముత్యాల సర్వయ్య,రెటీనేని ముత్యపు రావు, జార్పుల లోక్య నాయక్, మునగాల అంజి రెడ్డి,మారం రవీందర్ రెడ్డి, నీల రవికుమార్, మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కేతావత్ రవీందర్,రమావత్ మోహన్ కృష్ణ, వేముల రాజు,సర్పంచులు,కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డు గుడిపల్లి మండల కేంద్రంలో పంపిణీ

దేవరకొండ ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య ):-

తెలంగాణ ప్రభుత్వ నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గుడిపల్లి గ్రామ రేషన్ డీలర్ పడాల సాయికుమార్ మొదటి కార్డు గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా గోలి చిన్న రాములు గారికి ఇవ్వడం జరిగింది గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2026న రాష్ట్ర వ్యాప్తంగా కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్(ఆహార భద్రత) కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈవిడత లో మొత్తం 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు (1.06 కోట్ల కార్డులు) ఏటీఎం సైజులో యువర్ కోడ్ తో కూడిన ఆధ్యాత్మిక స్మార్ట్ కార్డులను అందజేస్తున్నారు అందులో భాగంగా మా గుడిపల్లి రేషన్ షాప్ కి సంబంధించి 976 కార్డులను గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ డీలర్ సాయికుమార్ చేతులకు అందించడం జరిగింది అధిక భద్రతా ఫీచర్లు నకిలీలను అరికట్టడానికి ఈ కార్డులలో హోలోగ్రామ్, ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ (ఞ=) కోడ్, వాటర్‌మార్క్, యూవీ (ఖ౦) లోగోతో పాటు మొత్తం 9 రకాల ఆధునిక భద్రతా ఫీచర్లు పొందుపరిచారు. క్యూఆర్ కోడ్ విధానం: కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబానికి సంబంధించిన పూర్తి రేషన్ వివరాలు క్షణాల్లో లభిస్తాయి. ఉచిత పంపిణీ: ఈ స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది, లబ్ధిదారుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయరు. ఉచిత సన్నబియ్యం అర్హులైన పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున వంద శాతం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం పేదల పట్ల దూర దృష్టితో ఆలోచనల భాగంగా ఈ స్మార్ట్ కార్డులు అందించడం జరుగుతుందని సర్పంచ్ తెలియ జేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను వార్డు సభ్యులు కత్తుల రమేష్ బోడ నాగరాజు ఎర్ర వంశీకృష్ణ గణపురం రాధిక యాదగిరి వొటెపు శ్రీను మాజీ ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు గణపురం సైదులు పోలే వెంకట్ మర్రి కృష్ణయ్య గణపురం యాదయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ





## అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాను పరిశీలించాలి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాను పరిశీలించాలాని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ బీఎల్ఓ అఖిలతో కలిసి స్థానికంగా ఇంటింటా ఓటరు అవగాహన, ధ్రువీకరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన నోటీసు ఫారాలను అందజేశారు. ఓటర్ల వివరాల ధ్రువీకరణకు సమర్పించాల్సిన అవసరమైన పత్రాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. నిర్దేశిత గడువులోగా అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఖచ్చితంగా నమోదయ్యేలా చూడవచ్చని ప్రజలకు వివరించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఓటరు జాబితాలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రత, సమానత్వంను పెంపొందించడంతో పాటు, ధ్రువీకరణ ప్రక్రియ ప్రతి పౌరుడికి సులభంగా, అందుబాటులో ఉండేలా చేయడమే తమ ప్రయత్నమని మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు.

## ప్రతి ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, ఆగస్టు 29(వార్త వేదిక సూర్య)



ప్రతి ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవాలని మోండా మార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం మారేడ్‌పల్లి మల్టీపర్పస్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ నంబర్ 216కు సంబంధించిన వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉందో లేదో ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెరిఫికేషన్‌కు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని, అవసరమైన వివరాలు మరియు పత్రాలను నిర్ణీత సమయంలో సమర్పించడం ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ 121 వ జయంతి వేడుకలు జాతీయ క్రీడా దినోత్సవం బారి స్పోర్ట్స్ ర్యాలీ

దేవరకొండ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):-

స్థానిక జడ్పీ (బీ ) హెచ్ ఎస్ నుండి ప్రారంభమైన ర్యాలీని గౌరవనీయులు సీఐ వెంకట్ రెడ్డి , అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి ర్యాలీని ప్రారంభించినారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనములో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి ఎస్ ఐ రాజు ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, యన్ వి టీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ అద్భుతమైన బాల్ కంట్రోల్ కారణంగా హాకీ క్రీడాలో "ది విజార్డ్" (ది విజర్డ్ ) అని పిలువబడ్డారు. ఆయన భారతదేశానికి 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో మూడు స్వర్ణ పతకాలు సాధించిపెట్టారు. భారత ప్రభుత్వం 1956 లో ఆయనకు పద్మభూషణ్ అవార్డును అందజేసింది. మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు అతని పేరు మీద ఉందని అన్నారు అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని ప్రతి రోజు క్రీడా మైదానంలో క్రీడలు ఆడాలని చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారని కాబట్టి ప్రతి విద్యార్థి క్రీడలు అలవర్చుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు దేవరకొండలో ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలను ఏర్పాటు అందుబాటులోకి తీసుకురావాలని అన్న కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ ,కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్, ఉమా మహేష్ ,వైస్ కరుణాకర్, తాళ్ల సురేష్, ఐడి ప్రసన్నకుమార్, జమీర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, రాజ్ కుమార్ రెడ్డి, జి రామకృష్ణ, సన్నీ, సాయి, అజయ్ చంద్ర, కానుగుల అంజి, యూనిస్, డాన్స్ మాస్టర్ వి నిఖిల, సాయి తేజ, పి ఇ టీ లు రజిత,విజయలక్ష్మి, రవి, కేతవత్ రవి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ఎస్ పి ఆ ర్ స్కూల్, రవీంద్ర భారతి స్కూల్, బచ్పన్ స్కూల్, బ్రిలియంట్ స్కూల్,జడ్పీ హె చ్ యస్ స్కూల్, మరియు యన్ సీ సీ విద్యార్థులు, గర్ల్స్ హై స్కూల్, మెటిల్డా స్కూల్, క్రీడాకారులు కళాకారులు అన్ని స్కూళ్ల సిబ్బంది యజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున పేరుపేరునా ధన్యవాదాలు



నాగర్‌కర్నూల్

# మహిళా క్రికెటర్లకు ఉజ్వల భవిష్యత్తు



నల్లగొండలో ఘనంగా మహిళా క్రికెట్ ఓపెన్ సెలక్షన్స్



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య )

హైదరాబాద్--నల్లగొండ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం మహిళా క్రికెట్ ఓపెన్ సెలక్షన్స్ ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70 మంది మహిళా క్రీడాకారిణులు ఈ సెలక్షన్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఇండియన్ క్రికెటర్ సునీత ఆనంద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అమీనుద్దీన్ మాట్లాడుతూ.. మహిళల్లో క్రికెట్ క్రీడను ప్రోత్సహించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ఓపెన్ సెలక్షన్స్ ఎంతగానో దోహదపడతాయని అన్నారు. రానున్న రోజుల్లో మహిళా క్రీడాకారిణులకు క్రికెట్ రంగంలో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారిణులను గుర్తించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిభావంతులను ఎంపిక చేసి హైదరాబాద్ ఉమెన్స్ క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ప్రీమియర్ లీగ్, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.

మహిళా క్రికెటర్ల కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రిటైర్డ్ చీఫ్ జస్టిస్ సింగిల్ మెంబర్ కమిటీ పి. నవీన్ రావుకు,ఉమెన్ క్రికెట్ ఆర్గనైజేషన్ కమిటీ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అమీనుద్దీన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నా మరియా, క్రికెట్ అడ్మిన్ ఫణీంద్ర, బి. శ్రావణి, కోచ్‌లు బుచ్చిబాబు, షఫీయొద్దీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్-పిజి పరీక్షకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా పరిధిలో నిర్వహించనున్న నీట్ (పి జి)-2026 పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.



నల్లగొండ పట్టణ పరిధిలో ఈ రోజు ఎస్.పి.ఆర్ స్కూల్, నెతాజీ నగర్, రామగిరి లో నిర్వహించనున్న నల్లగొండ పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో సెక్షన్ (144)163 బి.ఎన్.ఎస్.ఎస్, 2023 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. పరీక్ష ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడనున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం నుంచే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, పరీక్ష సజావుగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలలో భాగంగా పరీక్షా కేంద్రం చుట్టుపక్కల కమ్యూనికేషన్ ఆటంకం ఏర్పడే అవకాశం ఉంటుందని కావున ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు సెక్షన్ (144) 163, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్) అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. మైకులు, డీజేలు ఉపయోగిస్తూ ఉరేగింపులు నిర్వహించడంపై కూడా నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను మూసివేయాలని సంబంధిత యాజమాన్యాలను సూచించారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించి నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నీట్ (పి. జి)-2026 పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.




## సిర్సవాడ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నాగర్ కర్నూల్ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామంలో శనివారం నాడు గ్రామ సర్పంచ్ వాస శ్రీదేవి ఆధ్వర్యంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ అందజేయడం జరిగింది. ఈ కార్డుల ప్రత్యేక భద్రతా ప్రమాణాలతో సరికొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ఆధునిక భద్రతా ప్రమాణాలతో రూపొందించబడ్డాయి. చిరునామా గుర్తింపు ఈ కార్డులను ప్రజలు తమ అధికారిక చిరునామా గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చు. సౌకర్యవంతం పాత కాగితపు కార్డులతో పోలిస్తే ఇవి తీసుకువెళ్లడానికి, భద్రపరుచుకోవడానికి చాలా సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,యువకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




నాగర్ కర్నూల్ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భాషా సంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని స్మరించుకుంటూ ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తునమని తెలుగు అధ్యాపకులు డాక్టర్ రాఘవేందర్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమానికి పితామహుడని, తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు భాష పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల పూలతో పెద్ద అక్షరాల్లో "తెలుగు" అని ఆకట్టుకునేలా రూపొందించారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష ప్రాముఖ్యతపై ప్రసంగించడంతో పాటు పాటలు పాడి అలరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ అంజయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ వనిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమాదేవి, అధ్యాపకులు కోదండరాములు, రామకృష్ణ, శైలజతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పేదలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ) :



తాడూర్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు నిత్యావసరాల ను పంపిణీ చేసేందుకు రేషన్ షాపులను ఏర్పాటుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ఆలోచన అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని అన్నారు. నేడు ప్రతిపక్ష నాయకులు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలపై విమర్శలు చేస్తున్నారని , గతంలో అధికారంలో ఉన్న నాయకులు ప్రజల సంక్షేమం కోసం ఏం చేశారో ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద మల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్, ఎమ్మార్వో రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్, మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి!

### సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు 'బాకీ కార్డుల'తో నిరసనలు

### 6 గ్యారెంటీలు.. 420 హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి..

### దేవరకద్ర నియోజకవర్గంలో నిరసనలను విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే ఆల..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ సమరభేరికి సిద్ధమైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు 'బాకీ కార్డుల'తో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.




భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన, 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుపై చేపట్టబోయే నిరసన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు, పాలన వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'బాకీ కార్డుల' ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



## ఎస్ఐఆర్ రీ--సర్వేపై గ్రామసభ విచారణ

నాంపల్లి, ఆగస్టు 29:(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామంలో ్రూా నం.324 పరిధిలో ఎస్ఐఆర్ రీ--సర్వేకు సంబంధించి గ్రామసభ విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ హాజరై రీ--సర్వేకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఓటర్ల జాబితాకు సంబంధించి గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు, సూచనలు, వివరాలను అధికారులు స్వీకరించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవంలో పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని చాటిన వీురూ కేతేపల్లి విద్యార్థులు

నాంపల్లిఆగస్టు 29: (వార్త వేదిక సూర్య)




నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేతేపల్లి గ్రామంలోని MPPS కేతేపల్లి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరాలు, పదాలను ప్రదర్శిస్తూ తెలుగు భాష గొప్పతనాన్ని చాటారు. మాతృభాష అయిన తెలుగు ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషను చదవడం, రాయడం, మాట్లాడటంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రైమ్ పారామీటర్ల అమలులో నల్లగొండ జిల్లా పోలీస్ ఉత్తమ ప్రతిభ

### 8 అంశాల్లో సమగ్ర పనితీరుతో క్లస్టర్ -3 లో నల్లగొండ కు అగ్రస్థానం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య )



రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలు, పోలీస్ శాఖ పనితీరుకు సంబంధించి నిర్వహించిన సమీక్షలో నల్లగొండ జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, 8 కీలక అంశాల్లో సమగ్ర పనితీరు ఆధారంగా నల్లగొండ జిల్లాను క్లస్టర్- 3 లో అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి డీజీపీ సీవీ ఆనంద్ ఈరోజు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధించడంపై డీజీపీ ప్రశంసలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ సాధించిన ఈ విజయంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది వారి బృందాలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 29 (వార్తా వేదిక సూర్య )

విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం గురుకుల పాఠశాలలో యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెస్ చార్జీలను పెంచి, నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల విద్య, సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 102
ఆదివారం
30 ఆగష్టు 2026



## మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జగ్‌మోహన్ సింగ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి బీజేపీ నేత డీకే అరుణ పాల్గొన్నారు. తెలంగాణ జిల్లాల్లో తొలిసారిగా రాష్ట్రస్థాయి సమావేశం మహబూబ్‌నగర్‌లో నిర్వహించడం సంతోషకరమన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు మైనారిటీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని విమర్శించారు. మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. మైనారిటీల సమస్యలను పరిష్కరించే వరకు బీజేపీ అండగా ఉంటుందని, అవసరమైతే సీఎం నివాసం, సెక్రటేరియట్, అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

## విద్యార్థులు, పేదలకు సంక్షేమ పథకాలు అందాలి..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):






నవాబ్‌పేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న షూ, టై, బెల్ట్‌లను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

అనంతరం నవాబ్‌పేట మండల కేంద్రంలో పేద, అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను నవాబుపేట సర్పంచ్ గీతరాణి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

విద్యార్థుల సంక్షేమం, ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ముద్రించాలి..

### బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డిమాండ్.

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించాలని బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

పేదలకు అందుతున్న ఉచిత బియ్యం, ఆహార భద్రత పథకాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని, ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, లోకిరేవు శ్రీను, యాదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, మహిళల ఆత్మీయ రాఖీ శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):

రాఖీ పౌర్ణమి సందర్భంగా నవాబ్‌పేట మండలంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి విద్యార్థులు, మహిళలు ఆత్మీయంగా రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కాకర్లపాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా సిద్ధోటం గ్రామంలో మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విద్యార్థులు, మహిళలు చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలి



### జిల్లా సంక్షేమ అధికారిణి జరినా బేగం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):

ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారిణి జరినా బేగం అన్నారు. వన మహోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని డే కేర్ సెంటర్‌లో మొక్కలు నాటి మాట్లాడారు. చెట్లు ఆక్సిజన్ అందించడంతో పాటు సమస్త జీవుల మనుగడకు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ చెట్లు వర్షాలు కురవడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రమణయ్య, రాజసింహుడు, నస్కంటి నాగభూషణం, కోటేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, హన్మంతు, ఉమేష్ కుమార్, అబ్దుల్ మన్నాన్, హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండులో ప్రయాణికులకు కుర్చీల ఏర్పాటు

### సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి చొరవతో ఆర్టీసీ అధికారుల స్పందన..



మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండల కేంద్రంలోని బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం కుర్చీలను ఏర్పాటు చేశారు. బస్టాండులో ప్రయాణికులు కూర్చోవడానికి సరైన సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి గీతారాణి సుధాకర్ చారి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రయాణికుల సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్టాండులో కూర్చునే సౌకర్యం కల్పించాలని కోరారు. సర్పంచ్ విజ్ఞప్తికి స్పందించిన ఆర్టీసీ అధికారులు శనివారం బస్టాండులో ప్రయాణికులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేశారు. దీంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు ఇకపై సౌకర్యవంతంగా కూర్చునే అవకాశం ఏర్పడింది. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి కుర్చీలు ఏర్పాటు చేయించిన సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి చొరవపై స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్‌నినోతో కాదు..ముమ్మాటికీ కాంగ్రెస్ సృష్టించిన కరువే : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):

: రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాలమో, ఎల్‌నినో తో వచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ సృష్టించిన కరువే నని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి దున్నపోతుపై వాన పడ్డట్టుందని ఆరోపించారు. పాము తన పిల్లలను తానే చంపుకున్నట్లు.. కాంగ్రెస్ తెలంగాణ రైతాంగాన్ని చంపుతుందని విమర్శించారు.తెలంగాణ టూరిజం

కృష్ణా, గోదావరి నీళ్లు ఎట్లా పోతున్నాయో కేటీఆర్, తాము కళ్లకు కట్టినట్లు చూపించినం. సుందిళ్ల, అన్నారం బ్యారేజులు మంచిగున్నాయని సెంట్రల్ వాటర్ కమిషనే స్పష్టంగా తెల్చింది. 75 రోజుల్లో గోదావరిలో 150 టీఎంసీ నీళ్లను వృధాగా సముద్రం పాలు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో 150 టీఎంసీల నీటిని ఆంధ్రా పాలు చేశారని ఆరోపించారు.

ఆంధ్ర సీఎం అనధికార ఉత్తరులతో అక్రమంగా నీళ్లను దోచుకు పోయారని విమర్శిం చారు. వంద శాతం రేవంత్ రెడ్డి అనుమతితోనే జరుగుతుందని పేర్కొన్నారు. కేవలం బీఆర్‌ఎస్ పార్టీ ఒత్తిడితోనే సాగర్ గేట్లు కొంతమేరా వదిలిపెట్టారని వివరించారు. కుడికాలువకు నీళ్లిచ్చి ,ఎడమ కాలువకు ఎందుకు ఇస్తలేరని మంత్రులకు అడిగే సోయికూడా లేదని తెలిపారు.

కేసీఆర్ నాయకత్వంలో రైతాంగానికి న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, నియోజకవర్గం ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## గురుకులంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం..

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):

జడ్చర్ల గురుకుల పాఠశాలలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గురుకుల విద్యార్థులందరికీ భగవంతుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి ఆధ్యాత్మిక, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, మహిళల ఆత్మీయ రాఖీ శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):





రాఖీ పౌర్ణమి సందర్భంగా నవాబ్‌పేట మండలంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి విద్యార్థులు, మహిళలు ఆత్మీయంగా రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కాకర్లపాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా సిద్ధోటం గ్రామంలో మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విద్యార్థులు, మహిళలు చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు.

మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన సంస్కార్ స్కూల్ విద్యార్థులు..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 29 (వార్త వేదిక సూర్య):



సంస్కార్ స్కూల్ విద్యార్థులు జడ్చర్లలోని డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మొక్కలు, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, పాముల ప్రాముఖ్యతపై కోఆర్డినేటర్ డా. బి. సదాశివయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు మొక్కలు నాటి, కలుపు మొక్కలను తొలగిస్తూ శ్రమదానం చేశారు. అనంతరం పాములు పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటిని చంపకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులకు బొప్పాయి, నిమ్మ, దానిమ్మ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు.

కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

**- కోటమర్తి జెడ్పీహెచ్ఎస్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు**

**- విద్యార్థులకు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించిన న్యాయవాదులు**

**అడ్డగూడూరు(వార్త వేధిక సూర్య):-.** నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, వారి హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మెజిస్ట్రేట్ సత్తయ్య మాట్లాడుతూ.. సమాజంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాంర్థులకు ఎలాంటి ఆపద వచ్చినా భయపడకుండా తక్షణ సాయం కోసం 1098 (చైల్డ్ లైన్), 100 (పోలీస్), 108 (అంబులెన్స్), 112 (ఎమర్జెన్సీ) వంటి టోల్ ఫ్రీ నంబర్లను ఎలా ఉపయోగించుకోవాలో ఆయన వివరించా రు. అనంతరం సీనియర్ న్యాయవాది డేవిడ్, ప్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకో వాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' పట్ల అవగాహన కల్పించారు. ఎవరైనా మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తే అధైర్యపడకుండా ఎలా ఎదుర్కోవాలో, పోక్సో (ఫూజూూ) చట్టం ద్వారా నేరస్తులకు పడే శిక్షల గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు, వాహన చట్టాలపై కూడా మెలకువలు నేర్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల రాజ్యవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాసం విష్ణువర్ధన్ రావు, అగ్రీ లీగలైడ్ క్లినిక్ ప్రతినిధి కే. శ్రీశైలం, లీగల్ సర్వీస్ ప్రతినిధి కురిమేటి యాదయ్య, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి. విజయలక్ష్మి, ఏఏపీసీ చైర్మన్ చిత్తలూరి సరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండల పోలీసు అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## యాదాద్రి భువనగిరి

# త్రినిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



**చౌటుప్పల్ ఆగస్టు 29 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ పట్టణంలోనే స్థానిక త్రినిటీ పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు మరియు పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. ఈ సందర్భంగా కెవిబి కృష్ణారావు ధ్యాన్ చంద్ యొక్క గొప్పతనాన్ని, క్రీడా స్ఫూర్తిని విద్యార్థులకు చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని మరియు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు. అలాగే ఆగస్టు 22- 2026న హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని పయనీర్ స్కూల్లో తెలంగాణ లంగిడి అసోసియేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి లంగిడి క్రీడ పోటీల్లో త్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అందులో బాలికల విభాగంలో ఎస్.శ్రీనిత, బాలుర విభాగంలో ఎం.నిఖిల్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరు త్వరలో కేరళలో నిర్వహించే జాతీయస్థాయి క్రీడ పోటిల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిబి కృష్ణారావు గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు. టీచర్లు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాయబారి శ్రీకర్ రెడ్డిని కలిసిన నాయకులు

**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల ఖతార్ కు భారత నూతన రాయబారిగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల శ్రీకర్ రెడ్డి తొలిసారిగా ఆయన స్వగ్రామమైన మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి శనివారం చేరుకున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయిలో కీలక పదవికి ఎంపిక కావడం పట్ల ఆ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి మధు, ఎర్రవెల్లి కిరణ్ కుమార్ శ్రీకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.





స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.



# బాలల హక్కులపై అవగాహన



**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య):** బాల్య వివాహాల నిర్మూలన,బాల్య కార్మిక వ్యవస్థ,బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య కోరారు. శనివారం అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల నిర్మూలనపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు, వాహన చట్టాలు, ఫోక్సో గంజాయి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మానసిక, శారీరక వేధింపులు, ఎదురైనప్పుడు విద్యార్థినిలు అనుసరించే వలసిన పద్ధతులు మెలకువలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల రాజ్య వర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ డేవిడ్ ప్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్,లీడ్ లైన్ క్లినిక్ శ్రీశైలం, లీగల్ సర్వీస్ ప్రతీది కురిమేటి యాదయ్య , పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, ఏ ఏ పీసీ చైర్మన్ చిత్తలూరి సరిత, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌కు బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు



**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య ):** నూతనకల్ , మద్దిరాల మండలాల రైతులకు ప్రజలకు సీలింగ్ భూముల పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీని నూతనకల్ లో శనివారం నిర్వహించే బహిరంగ సభకు మోత్కూరు మండల,పట్టణ నుంచి కాంగ్రెస్ నాయకులు కలిసి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ కౌన్సిలర్లు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును అభివృద్ధి చేయాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న**



**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):** పట్టణం నెలకొన్న డంపింగ్ యార్డును మున్సిపల్ అధికారులు అభివృద్ధిని వెంటనే చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. శనివారం పట్టణంలోని డంపింగ్ యార్డును మున్సిపల్ కౌన్సిల్ సభ్యులతో కలిసి ఆమె సందర్శించారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో తడి,పొడి,చెత్తలుగా వేరు, వేరు చేసి శాస్త్రీయ పద్ధతిలో ఎరుపు తయారు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల,సుల్తాన్ స్వామి కొండ శోభ,మొగుళ్ళ అనురాధ,గనగాని శైలజ,పన్నాల శ్రీవిద్య బీసు శ్రీకాంత్,నల్ల మధు, కారుపోతులవెంకన్న,మెంట రమణ పాల్గొన్నారు.

# గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు చిరస్మరణీయం

**- సామాన్యులకు అర్థమయ్యే వ్యవహారిక భాషలోనే రచనలు సాగాలి: వక్తలు**



**రామన్నపేట/ఆగస్టు 29( వార్తా వేదిక సూర్య) :** వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని భాషల్లో తెలుగు భాష ఎంతో మధురమైనదని అన్నారు. పలువురు భాషావేత్తలు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. అలాంటి మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావంతో వ్యవహరించాలని, తెలుగు భాషను నిరాదరణకు గురిచేయకూడదని సూచించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ గ్రాంథిక భాషలో రచనలు చేయడం వల్ల సామాన్య ప్రజలకు వాటి భావం సులభంగా అర్థం కాదన్నారు. ప్రజలు నిత్యజీవితంలో మాట్లాడుకునే వ్యవహారిక భాషలోనే రచనలు సాగించాలనే ఉద్దేశంతో గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషా ఉద్యమాన్ని చేపట్టారని తెలిపారు. తెలుగు భాష అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. గ్రాంథిక భాషావాదులపై గిడుగు రామ్మూర్తి పంతులు పిడుగులాంటి పోరాటం చేశారని, భాష పట్ల ఆయనకున్న అంకితభావం, సామాన్య ప్రజలకు భాషను చేరువ చేయాలన్న తపన ఆదర్శనీయమని డాక్టర్ కృష్ణ కౌండిన్య పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. రత్నమంజుల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, పరిపాలనాధికారి జి. కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత



**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988బి89 ఎస్.ఎస్.సి బ్యాచ్ చెందిన మహమ్మద్ మహబూబ్‌ఆలీ ఇటీవల అకాల మృతిచెందారు. ఆయన ఆకాల మృతిచెందటం పట్ల శనివారం తోటి స్నేహితులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన మహబూబ్‌అలీ కుటుంబానికి 21000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పులిపాటి రమేష్,కొయ్యలకారి నరేందర్,మహమ్మద్ అలీ, బిరుదు శ్రీనివాస్,మొదెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాలల హక్కుల సాధనకై 'చలో సెక్రటేరియట్'ను విజయవంతం చేయండి

**- వలిగొండలో పోస్టర్లు ఆవిష్కరణ**



**వలిగొండ:ఆగస్టు 29( వార్తా వేదిక సూర్య) :** రాష్ట్రంలో మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలవుతున్న రోస్టర్ విధానంవల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల హక్కులు, అవకాశాల పరిరక్షణే ధ్యేయంగా తలపెట్టిన 'చలో సెక్రటేరియట్' మహా ధర్నాను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ కేంద్రంలో శనివారం కరపత్రాలు, గోడపత్రికల విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, నాయకులు ఏకతాటిపై నిలిచి తమ డిమాండ్లను గళమెత్తారు. ప్రస్తుత రోస్టర్ విధానం మాలల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉందని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్ జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తెలంగాణ, మాల మహానాడు నాయకులు పెరుమాళ్ళ యాదగిరి , కూచి మల్ల నాగేష్, రాపోలు పవన్ కుమార్, నీలం నరేందర్, వల్లమాల రాములు, పుర్మ అంజయ్య, కాశమల్ల శేఖర్, బుంగ శేఖర్, కట్ట సురేష్, వల్ల మల్ల రత్నయ్య, బోడ విజయ్, నీలం నరేష్ ,సంగిశెట్టి దేవదాసు, కట్ట దానయ్య, జక్క స్వామి ,భూతం శ్రీకాంత్, వల్ల మల్ల కృష్ణ, దాసరి లింగస్వామి, వల్ల మల్ల సైదులు, కూచిమల్ల నాగేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



**వలిగొండ :ఆగస్టు 29 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ప్రగతి విద్యాలయం 2001 - 02 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం మిత్రుడు బొడ్డు నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి కూతురు రిషిక పేరు మీద రూ.50,000/- ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న, గూడూరు రమణారెడ్డి, గూడూరు రాజశేఖర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, బెలిదె సంతోష్ కుమార్, సురేందర్, జంగులు, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడారంగంలో విద్యార్థులు రాణించాలి



**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. శనివారం ఆ పాఠశాలలో తెలుగు భాషా ,క్రీడ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్,క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, మర్రి జయశ్రీ, క్రీడా ఉపాధ్యాయులు వెంకటరమణలను ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తౌర్ర ఉప్పలయ్య, కె శ్రీనివాస్, బి లలితా కుమారి, ధర్మారపు వెంకటయ్య, ఏ వెంకటాచారి, జె ప్రవీణ్ కుమార్,జి రవి, డి స్వప్న,జె.రవికుమార్ బి. నర్సయ్య,ఆర్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 102 || ఆదివారం ఆగస్టు, 30, 2026 ||




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: బీజేపీ పార్టీ డిమాండ్**

**భువనగిరి టౌన్ ఆగస్టు 29,వార్త వేదిక సూర్య**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమాన్ని శనివారం భువనగిరి పట్టణంలోని రైతు బజార్ వద్ద నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయిం బర్స్‌మెంట్ సమస్య కేవలం డబ్బులకు సంబంధించినది కాదని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని సందర్భాల్లో కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు విద్యా ర్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మధ్యతరగతి, పేద కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించేందుకు అప్పులు చేసి కళాశాలల్లో చేర్పిస్తున్నారని, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుందనే నమ్మకంతో పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.

ప్రభుత్వం బకాయిలు చెల్లిం చకపోతే తల్లిదండ్రులు మరోసారి అప్పులు చేసి ఫీజులు చెల్లించాలా అని ప్రశ్నించారు. విద్యార్థి ఏ పార్టీకి చెందినవాడో తమకు అవసరం లేదని, అతని భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా చూడటమే బీజేపీ ప్రధాన డిమాండ్ అని అన్నా రు."విద్యార్థుల ఫీజులు చెల్లించేందుకు ప్రభుత్వానికి డబ్బులు లేవా? లేక విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ ప్రాధాన్యతలో లేదా?" అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద విద్యార్థి చదువు ఆగిపోతే అది ఒక్క కుటుంబానికి మాత్రమే నష్టం కాదని, తెలంగాణ భవిష్యత్తుకు కూడా నష్టమేనని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ జి ల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాం సుందర్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా కోశా ధికారి సోమ నరసయ్య, జిల్లా కార్యదర్శులు కామి టికారి కృష్ణ, వేముల నరేష్, తడిసిన మల్లారెడ్డి, మేడి కోటేష్, మీడియా కన్వీనర్ ఆకుతోట రామ కృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహా రావు, భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్న పురం బలరాం, సీనియర్ నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, కోల బిక్షపతి, సుర్వి శ్రీనివాస్ గౌ డ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణ చారి, వివిధ మండలాల అధ్యక్షులు, మోర్చాల అధ్య క్షులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్ ఆగస్టు 29 వార్తా వేదిక సూర్య** : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో హైవేపై కస్తూరిబా పాఠశాలకు వెళ్లే వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని శనివారం పరిసరాల వ్యాపారస్తులు నివాసవాసులు ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బ్యాంకులో, కళాశాల, హాస్టల్స్ బ్యాంకులో ఎక్కువగా ఉండటంతో ఇక్కడ ప్రజలు నిత్యం కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. కావున ఇక్కడ అండర్ క్రాస్ బ్రిడ్జి కచ్చితంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యం ఉంటుందని వారు వినతిపత్రంలో తెలిపారు. ఇక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు కూడా పాఠశాలలకు వెళ్లేందుకు ఎంతో సౌకర్యార్థకంగా ఉంటుందని వారు తెలిపారు. అధికారులు నాయకులు వెంటనే స్పందించి అండర్పాస్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని వారి కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బొడ్డు అంజిరెడ్డి వీసం చంద్ర రెడ్డి, ఎండి మున్నాభాయ్, సుర్కంటి రాజిరెడ్డి, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

## వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**- డిటిఓ నరేశ్**



**మోత్కూరు, ఆగస్టు 29 (వార్త వేదిక సూర్య):** వాహన దారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డి టి ఓ నరేష్ సంగెం తెలిపారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ లక్ష్మి మోటార్స్ నిర్వాహకులకు రాష్ట్ర స్థాయి బెస్ట్ స్కూటర్ సేల్స్ అవార్డు వచ్చిన సందర్భంగా హీరో డెస్టిని కస్టమర్ మీట్ ను శనివారం షోరూంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిటీఓ నరేష్ పాల్గొని మాట్లాడుతూ శ్రీ లక్ష్మి మోటార్స్ నిర్వాహకులకు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల వారిని అభినందించారు. డి టి ఓను మున్సిపల్ పాలక వర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల రాములు,సుల్తాన్ స్వామి, కొండా శోభ సోంమల్లు, మొగుళ్ల అనురాధ శ్రీనివాస్ రెడ్డి, గనగాని శైలజ నర్సయ్య, బీసు శ్రీకాంత్ గౌడ్,నల్ల మధు,కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నాగేష్, శ్రీ లక్ష్మి మోటార్స్ నిర్వాహకులు మెట్టు మంగేష్, మెట్టు గణేష్, నాగలక్ష్మి, శ్రీ లత,వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3న రక్తదాన శిబిరం



**మోత్కూరు, ఆగస్టు 29 ( వార్త వేదిక సూర్య):** రెడ్ క్రాస్ సంస్థ, టీఎస్ యుటిఎఫ్ మండలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న స్థానిక హెచ్ పి పెట్రోల్ బంక్ ఆవరణంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కేనపల్లి వెంకటాచారి తెలిపారు.శనివారం ఈ మేరకు మున్సిపల్ కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ ఓ సత్యనాథ్ సభ్యులు గుండు ప్రసాద్ చేపూరి అనిల్, అహ్మద్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, యుటిఎఫ్ నాయకులు అన్నారం సత్తయ్య,సుబ్రహ్మణ్య శర్మ,, తౌర్ర ఉప్పలయ్య, రవికుమార్, జి మల్లేశం,ఎం.నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత మృతి

**వలిగొండ, ఆగస్టు 29 ( వార్తా వేదిక సూర్య ):** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన అశ్విని ని కంచనపల్లి గ్రామానికి చెందిన కొలిచేలిమి మహేష్ కి ఇచ్చి 2023 సం లో వివాహం జరిపించగా వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. భర్త మహేష్ తరచు వరకట్నం కొరకు వేధిస్తుండగా శనివారం ఉదయం అందాజా 06: 30 గంటల సమయములో అశ్విని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు భర్త మీద కేసు నమోదు చేసి చౌటుప్పల్ డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి విచారణ చేస్తున్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరికి బీఆర్ఎస్ సన్నాహాలు



**భువనగిరి టౌన్ ఆగస్టు 29:, వార్త వేదిక సూర్య :**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న "కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరిలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి. రాష్ట్ర నాయకుడు వచ్చిన వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి మొగిల శ్రీనివాస్. బీర్ మల్లయ్య. పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్లు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అకారణంగా ఓట్ల తొలగింపు కుట్రను మానుకోవాలి

**- 27వ వార్డులో ఓటర్లకు ఇచ్చిన నోటీసులను పునఃపరిశీలించాలి: బీఆర్ఎస్ డిమాండ్**



**భువనగిరి టౌన్ ఆగస్టు 29, వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో ఎస్ఐఆర్ (ా×=) ప్రక్రియ పేరుతో ఓటర్లకు ఇచ్చిన నోటీసులను పునఃపరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.ఈ మేరకు బీఆర్ఎస్ భువనగిరి పట్టణ నాయకులు ఎండీ నాజిమ్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. 27వ వార్డులో మొత్తం 1,076 మంది ఓటర్లు ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా సుమారు 421 మంది ఓటర్ల పేర్లు లేదా వారి కుటుంబ సభ్యుల వివరాలు తప్పుగా నమోదయ్యాయని పేర్కొంటూ బీఎల్ఓల ద్వారా నోటీసులు అందజేశారని తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించకుండా జాబితాలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. 27వ వార్డులో నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు తహసీల్దార్ సిబ్బందిని పంపించి, ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ఎలాంటి కారణం లేకుండా అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే చర్యలను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి.మాజీ కో- సభ్యుడు ఇక్బాల్ చౌదరి. మైనార్టీ నాయకులు నజీమ్. ఖాజమ్. మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**మోత్కూరు, 29 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు పరిధిలో నెలకొన్న సమస్యలను నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ గడ్డం స్వప్న అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.అంగడి బజార్‌ను అంగడి మార్కెట్‌కు మార్చడం, అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆర్అండ్‌బీ అధికారుల సహకారంతో రహదారి అభివృద్ధి చేయడం, పట్టణంలో కోతుల బెడద నివారణకు ఇప్పటికే కోతులను పట్టుకున్న నేపథ్యంలో మిగిలిన కోతులను కూడా పట్టించడం వంటి అంశాలపై చర్చించారు. రానున్న బోనాలు, వినాయక చవితి పండుగల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అదనంగా విద్యుత్ బల్బులు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన మొత్తం 11 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, వైస్ చైర్‌పర్సన్ పల్లెర్ల వెంకన్న గుప్తా,, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్,నల్లమధు, కారుపోతుల వెంకన్న, మెంట రమణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాల ఉత్సవం



**భువనగిరి టౌన్ ఆగస్టు 29, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని బార్పేట్, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భువనగిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సిద్ధంకి కోటయ్య ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో భువనగిరి పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొలుపుల కమలాకర్, కూర వెంకటేష్, మాటూరి అశోక్, కొలుపుల నాగరాజు, కూర శ్రీనివాస్, ఎనబోయిన చంద్రశేఖర్, కొలుపుల కిష్టయ్య, పలపటి శ్రీనివాస్, తుపాకుల అనిల్, సైదులు, శ్రీకాంత్, సూరి తదితరులతో పాటు ముదిరాజ్ బంధువులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**